www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :01 | బుధవారం | 08 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :04 వెల :05






# మూసీ పరీవాహక ప్రాంతంలో ఎవరూ భయపడవద్దు...
## అండగా ఉంటానుల - మధుయాష్కీ



హైదరాబాద్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు తాను అండగా ఉంటానని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ హామీ ఇచ్చారు. చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలోని సాయిబాబా గుడి వద్ద మూసీ పరీవాహక ప్రాంతవాసులతో ఆయన సమావేశమయ్యారు. కూల్చివేతలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్లు కూలిస్తే తాము ఎక్కడ ఉండాలని ఆవేదన చెందారు. ఆయనకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యాష్కీ మాట్లాడుతూ... ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. మూసీ ప్రక్షాళన, సుందరీకరణలో భాగంగా నిర్వాసితుల విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా ఆలోచిస్తోందన్నారు. హైదరాబాద్ లోపల మూసీ వేరని, చైతన్యపురి, కొత్తపేట, నాగోల్ లాంటి శివారు ప్రాంతాల్లో వేరని అన్నారు. హైదరాబాద్‌లో మూసీ తక్కువ వెడల్పుతో ఉంటుందని, చైతన్యపురి, కొత్తపేట, నాగోల్ ప్రాంతాలలో చాలా విశాలంగా ఉంటుందన్నారు. పరీవాహక ప్రాంతంలో ఇళ్లులేని వైపు ఎక్కువగా భూసేకరణ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడుతానని, తద్వారా ఇళ్లు కోల్పోకుండా ప్రయత్నం చేస్తానన్నారు. ప్రజల అనుమానాలు, భయాలను తీర్చడానికి స్వయంగా తానే సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వద్దకు నిర్వాసితులను తీసుకెళ్లి మాట్లాడుతానన్నారు. ప్రజలతో చర్చించకుండా ఎవరి ఇళ్లను కూల్చేది లేదన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు చెరువులు, కుంటలను మింగేశారని ఆరోపించారు. చెరువులను ఆక్రమించిన వారిపై విచారణ జరిపించడం ఖాయమన్నారు.

# తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ కోసం జ్యుడిషియల్ కమిషన్



హైదరాబాద్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటైన తెలంగాణ క్యాబినెట్ సబ్ కమిటీ తాజాగా ప్రభుత్వానికి కీలక సిఫారసు చేయాలని నిర్ణయించింది. ఎస్సీ రిజర్వ్ డ్ కులాలను వర్గీకరించడంపై అధ్యయనం చేసేందుకు ఏక సభ్య జ్యుడిషియల్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ కు సూచించనుంది. రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నేడు క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ సబ్ కమిటీ ఇప్పటికే మూడు పర్యాయాలు సమావేశమైంది. 2011 జన గణన డేటాను ఉపయోగించుకుని ఎస్సీ వర్గీకరణ చేయాలని ఈ సబ్ కమిటీ తీర్మానించింది. ఈ క్రమంలో, సుప్రీంకోర్టు లేదా, హైకోర్టు రిటైర్డ్ జడ్జితో ఏక సభ్య జ్యుడిషియల్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించాలని నేటి సమావేశంలో ఈ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఎస్సీ కులాల్లో అంతర్గతంగా వెనుకబడి ఉన్న కులాలు ఏవో గుర్తించేందుకు ఈ కమిషన్ తో అధ్యయనం చేయించాలని భావిస్తోంది.

# రేవంత్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి



హైదరాబాద్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచి... రాజ్యాంగపరమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి రుణమాఫీ విషయంలో అబద్ధాలు చెబుతున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలతో రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. బ్యాంకులకు వెళ్లి రూ. 2 లక్షల రుణం తీసుకోవాలని, తాము అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న మాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారని, కానీ ఆ తర్వాత మాట మార్చారని తెలిపారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాల్లో పర్యటించి దేవుళ్లపై ఒట్టు పెట్టి ఆగస్ట్ 15 లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారని ఇప్పటి వరకు అందరికీ మాఫీ కాలేదన్నారు. తొలుత రూ. 49 వేల కోట్లు అన్నారని, ఆ తర్వాత రూ. 40 వేల కోట్లు అని చెప్పారని, మరోసారి రూ. 31 వేల కోట్లు అని చెప్పారని, కానీ బడ్జెట్‌లో పెట్టింది మాత్రం రూ. 26 వేల కోట్లు మాత్రమే అన్నారు. ఆగస్ట్ 15 నాటికి కేవలం రూ. 18 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారన్నారు. మూడు దశల్లో రుణమాఫీ చేశామని ప్రధాని మోదీకి రాసిన లేఖలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరమన్నారు.

# ఫీజుల చెల్లింపుల్లో సర్కారు నిర్లక్ష్యం

### - 13 లక్షల విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరం.. ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించాలి
### - కాంగ్రెస్ మోసాన్ని హరియాణ ప్రజలు గమనించారు: హరీశ్ రావు



హైదరాబాద్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయి విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను అగమ్యగోచరంగా మార్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. విద్యాసంస్థల యాజమాన్యాలు టీసీ, ఇతర సర్టిఫికెట్లు ఇవ్వని కారణంగా ఈ విద్యాసంవత్సరం చదువును కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. మంగళవారం తెలంగాణ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు హైదరాబాద్‌లో హరీశ్ రావును కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా, సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ. 19 వేల కోట్లు ఫీజుల కోసం నిధులు విడుదల చేశామని తెలిపారు. ఏటా సగటున క్రమం తప్పకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కోసం రూ. 2వేల కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన పది నెలల్లో ఒక్కరూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ఇప్పటిక్కేనా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ విద్యార్థులకు కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు రావడం సంతోషకరమని, మూడు లక్షల పైగా ర్యాంకులు వచ్చిన వారికి కూడా సీట్లు దక్కడం కేసీఆర్ ఘనతేనని హరీశ్ రావు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడేనాటికి కేవలం 5 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉండగా బీఆర్ఎస్ సర్కారు ప్రత్యేక కార్యాచరణ కారణంగా.. గడిచిన పదేళ్లలో 34కు పెరిగాయన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేసిన మోసాన్ని హరియాణ ప్రజలు నిశితంగా గమనించారని, ఆ ప్రభావం అక్కడి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనబడిందని పేర్కొన్నారు. కాగా.. కశ్మీర్‌లో బీజేపీని కూడా విశ్వసించలేదని, దీంతో రెండు జాతీయ పార్టీలపట్ల ప్రజల్లో ఉన్న విముఖత స్పష్టమైందని ఆయన అన్నారు. రాష్ట్రంలో జీతాలు లేక ఆశాలు, ఆంగన్‌వాడీలు, పార్ట్‌టైం, గెస్ట్ లెక్చరర్లు పండుగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని హరీశ్ రావు అన్నారు. ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామన్న ప్రభుత్వం చెబుతున్నా.. ఆచరణలో జరగడం లేదని విమర్శించారు. కాగా, మంగళవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో హరీశ్‌రావును ఆశావర్కర్లు కలిసి తమకు ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదంటూ గోడు వెళ్లబోసుకున్నారు.

# హర్యానాలో బీజేపీ... జమ్మూ కశ్మీర్ లో ఎన్సీ-కాంగ్రెస్ కూటమి విజయం



న్యూ ఢిల్లీ,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. హర్యానా ప్రజలు హృదయపూర్వకంగా తమను ఆశీర్వదించారని హర్షం వ్యక్తం చేశారు. బీజేపీకి మరోసారి స్పష్టమైన మెజారిటీ ఇచ్చిన హర్యానా ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. ఇది సుపరిపాలన, అభివృద్ధి రాజకీయాలకు దక్కిన విజయం అని అభివర్ణించారు. హర్యానా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీజేపీ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని హామీ ఇస్తున్నానని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలందరికీ హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తున్నానని ట్వీట్ చేశారు. ఈ ఘనవిజయం కోసం బీజేపీ శ్రేణులు అవిశ్రాంతంగా పనిచేశాయని కొనియాడారు. ప్రజలకు మంచి పాలన అందించడమే కాకుండా, అభివృద్ధి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లారని ప్రశంసించారు. ఇక, జమ్మూ కశ్మీర్ లో బీజేపీ సాధించిన ఫలితాల పట్ల గర్విస్తున్నానని ప్రధాని మోదీ వెల్లడించారు. "బీజేపీకి ఓటు వేయడంపై ద్వారా మాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. జమ్మూ కశ్మీర్ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతూనే ఉంటామని మాటిస్తున్నాను. ఈ సందర్భంగా తీవ్రంగా శ్రమించిన మా కార్యకర్తలను అభినందిస్తున్నాను. ఏదేమైనా జమ్మూ కశ్మీర్ లో జరిగిన ఈ ఎన్నికలు చాలా ప్రత్యేకమైనవి. ఆర్టికల్ 370, 35(ఏ) తొలగింపు తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు ఇవి. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉందని చాటుతూ ప్రజలు భారీగా పోలింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్మూ కశ్మీర్ లోని ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాను" అంటూ మోదీ పేర్కొన్నారు.

# హర్యానా ప్రజలు కాంగ్రెస్ అబద్ధపు హామీలను విశ్వసించలేదన్న కేటీఆర్



హైదరాబాద్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : హర్యానా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. నేటి ఎన్నికల ఫలితాలతో కొన్ని అంశాల్లో స్పష్టత వచ్చిందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మహారాష్ట్ర, ఝూర?ండ్, ఢిల్లీ ఎన్నికల ఫలితాల తర్వాత మరింత స్పష్టత వస్తుందన్నారు. 2029 ఎన్నికల్లో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ మేజిక్ ఫిగర్‌కు దూరంగా ఆగిపోతాయన్నారు. తదుపరి కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకమవుతాయన్నారు. దశాబ్దం, అంతకంటే ఎక్కువ కాలమే ఈ పరిస్థితి కొనసాగవచ్చని అభిప్రాయపడ్డారు. ఐదు హామీల పేరుతో కర్ణాటకలో, ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణలో, 10 హామీలతో హిమాచల్ ప్రదేశ్‌లో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి హర్యానా ప్రజలు మాత్రం బుద్ధి చెప్పారని, వారి అబద్ధపు హామీలను నమ్మలేదని పేర్కొన్నారు. ప్రపంచం ఇప్పుడు అన్ని విధాలుగా అనుసంధానమైందని, ఇలాంటి పరిస్థితుల్లో హామీలను అమలు చేయకుంటే నష్టం తప్పదని కాంగ్రెస్ పార్టీకి అర్థమై ఉంటుందన్నారు.

# మహిళా సంఘాలకు ఆర్టిసి అద్దె బస్సులు



హైదరాబాద్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశలో తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారి ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా కార్యాచరణను సిద్ధం చేస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో.. మహిళా సంఘాలకు ఉపాధి కల్పిస్తూ వారి ద్వారా కొనుగోలు చేసిన బస్సులను హైర్ చేసుకోవాలని ఆర్డీసీ నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని ఫిక్స్ అయింది. తాజాగా.. సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ, పంచాయితీరాజ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనగా.. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపు విధివిధానాలపై చర్చించారు. మొదటి విడతలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లోని మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా మహబూబ్‌నగర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లా కరీంనగర్‌లను ఎంపిక చేశారు. మొదటి విడతలో 100 నుంచి 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలు కొనుగోలు చేసే ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ బాధ్యతల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారు. ఇక.. ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు లాంటి అంశాలన్నింటితో కూడిన సమగ్ర నివేదిక సమర్పించిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

# తెలంగాణలో మోటార్ వెహికిల్ యాక్ట్ మరింత కఠినతరం



హైదరాబాద్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రవాణాశాఖలో పలు కీలక మార్పులు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్. ప్రధానంగా.. వెహికిల్ స్క్రాప్ పాలసీ, వాహనాల ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్లు, వాహన్ సారథి పోర్టల్ అమలు, ట్రాఫిక్ రూల్స్ కఠినతరం చేయడం, అవగాహన కల్పించడం లాంటి అంశాలపై ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. దానిలో భాగంగా.. దేశంలోని 28 రాష్ట్రాలు ఇప్పటికే అమలు చేస్తున్న భారత మోటారు వాహన చట్టంలోని వాహన్ సారిథి తెలంగాణలోనూ అమలు చేయబోతున్నామన్నారు. దీని ద్వారా వాహనదారులకు సంబంధించిన అంతరాష్ట్ర ఇబ్బందులకు చెక్ పడుతుందని చెప్పారు.

## మహాలక్ష్మీ దేవి అవతారాన్ని దర్శించుకున్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్



గుమ్మడిదల,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామంలో మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన దుర్గామాత అమ్మవారి పూజలో మంగళవారం మహాలక్ష్మీ దేవి అవతారాన్ని దర్శించుకొని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ దర్శించుకున్నారు ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకున్నట్లు సూచించారు ప్రతి ఏటా ఏర్పాటు చేసుకొని నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు పాల్గొన్న ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరినట్లు తెలిపారు కార్యక్రమంలో వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు మహిళా భక్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

---

## తాగి వాహనం నడపకూడదు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి

- ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి ట్రాఫిక్ సిఐ లాలూ నాయక్....
- డీఎస్పీని మరియు ట్రాఫిక్ సిఐ నీ సన్మానించిన డీసీఎం వర్కర్స్ యూనియన్ నాయకులు.



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : పటాన్చెరువు పట్టణ డి సి వర్కర్స్ యూనియన్ (సి ఐ టి యూ )ఏర్పాటు చేసుకున్న సందర్భంగా డిఎస్పి రవీందర్ రెడ్డి గారిని మరియు ట్రాఫిక్ సిఐ లాలూ నాయక్ గారిని కలిసి బోకే అందించి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. యూనియన్ ఏర్పాటు చేసుకున్న విషయం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మరియు ట్రాఫిక్ సిఐ లు మాట్లాడుతూ మద్యం తాగీ వాహానలు నడపకూడదని వారు అన్నారు, అలాగే ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని వారు సూచించారు, డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలని అన్నారు, డ్రైవర్లు జాగ్రత్తగా లేకపోతే రెండు వైపులా నష్టం జరుగుతుందని అన్నారు,అప్పుడు కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య మరియు యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి కృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## పెరిగిన నెల వేతనాన్నిసిఐటియు ఉద్యమ నిధి రాజయ్య కి అందజేత



పఠాన్ చేరు,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : పాశమైలారంలోని వాగ్వాల్స్ పరిశ్రమలో వేతన ఒప్పందం అయినా సందర్భంగా పెరిగిన ఒక నెల వేతనాన్ని సిఐటియు ఉద్యమ నిధినిీ యూనియన్ అధ్యక్షులు కే రాజయ్య కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కే రాజయ్య మాట్లాడుతూ నిధి అందించినా కార్మికులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు, ఈ నిధి నినీ కార్మిక ఉద్యమాలకు ఖర్చు చేస్తామని ఆయన తెలియజేశారు. కార్మిక పోరాటాలను మరింతగా బలోపేతం చేస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా ఉద్యమాలు సిఐటియు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. కార్మికులకు అండగా, కార్మికులకు రక్షణగా సిఐటియు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆఫీజ్, మురళి,డేవిడ్ రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

## పి ఆర్ టి యు 35వ రాష్ట్ర కౌన్సిల్ కార్యవర్గ సమావేశం




గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ పి ఆర్ టి యు 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు అంతాయిపల్లి షామీర్పేట్ లో ఉపాధ్యాయ బృందం సమక్షంలో ఘనంగా జరిగాయి. కాగా 2024 26వ సంవత్సర రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మర్కుక్ మండల ఉపాధ్యాయులకు పెద్దపీట వేస్తూ ఐదు అసోసియేట్ అధ్యక్ష పదవులు నాలుగు ఉపాధ్యక్ష పదవులు సమకూర్చడం సంతోషకరంగా ఉందని మర్కుక్ మండల పిఆర్టియు అధ్యక్షులు శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నూతన కార్యవర్గంలో మర్క్యూక్ మండలం నుండి కొత్త నరేందర్ రెడ్డి యుపిఎస్ శివారువెంకటాపూర్,కూచిరెడ్డి,ప్రధానోపాధ్యాయులు యుపిఎస్ శివారు వెంకటాపూర్, నర్సింలు ప్రాథమిక పాఠశాల చేబర్తి, రామకృష్ణారెడ్డి యూపీఎస్ ఎర్రవల్లి,ఎండి షాబుద్దీన్ జెడ్ పి హెచ్ ఎస్ పాములపర్తి, రజిత రెడ్డి ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠ శాల దామరకుంట వీరు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సరితా దేవి ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల మర్కుక్, యాదిరెడ్డి జెడ్ పి హెచ్ ఎస్ పాములపర్తి, గణేష్ జడ్.పి.హెచ్.ఎస్ మర్కుక్, శ్రీధర్ ప్రాథమిక పాఠశాల చేబర్తి లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఎన్నికయ్యారని మండల అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్ తెలిపారు. వీరి ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డికి ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర అధ్యక్షునిగా పింగళి శ్రీపాల్ రెడ్డి తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా ప్రధాన కార్యదర్శిగా పులగం దామోదర్ రెడ్డిని ఉపాధ్యాయులు ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం ఈ సమావేశంలో 2003 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని, సిపిఎస్ స్థానంలో ఓపీఎస్సీ అందరికీ ఉపాధ్యాయులందరికీ ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు పూర్తి చేయాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో తరగతి కి ఒక ఉపాధ్యాయుడితో పాటు ప్రధానోపాధ్యాయులు ఉండాలని పెండింగ్ లో ఉన్న డి ఏ లు వెంటనే మంజూరు చేయాలని తీర్మానాలు చేశారు.ఈ కౌన్సిల్ సమావేశాలకు జిల్లా కార్యదర్శి బాలకిషన్ సీనియర్ నాయకులు రమణారావు, వెంకటేశ్వర్ రెడ్డి, కేశవరెడ్డి మండల అసోసియేట్అధ్యక్షుడు శ్రీనివాస్, రవీందర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ రఘునందన్ రావు



జగదేవపూర్ రూరల్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత అమ్మవారిని మంగళవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన ఎంపీ రఘునందన్ రావు కి అర్చకులు స్వాగతం పలికి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.మరియు శివాజీ యూత్ యూత్ సభ్యులు ఎంపీ నీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దాసరి ఐలయ్యపాల్గొన్నారు.

---

## సత్యం ధాబ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ



జహీరాబాద్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : చిరాగ్పల్లి పోలీస్: తేది 07.10.2024 రాత్రి సమయంలో సత్వర్ గ్రామా శివారులో గాల్ సత్యం ధాబ సమీపంలో ముంబయి వైపు పోవు జాతీయ రహదారి-65 పై ఒక గుర్తు తెలియని వాహనం, ఒక గుర్తు తెలియని ఒక మగ మనిషి వయస్సు: సుమారుగా 28 నుండి 35 సంవత్సరాలు అను వ్యక్తిని ఒక గుర్తు తెలియని వాహనము యొక్క డ్రైవర్ అతివేగంగా అజాగ్రతగా నడిపి టక్కరు ఇవ్వగా అట్టి గుర్తు తెలియని మగ మనిషి తలకు మరియు ఇతర శరీర భాగాలలో బలమైన రక్త గాయాలైనాయని, అట్టి వ్యక్తి ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి జహీరాబాద్ లో చికిత్స పొందుతున్నదని చిరాగ్ పల్లి యస్. ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు .

---

## మట్టిలో మాణిక్యం, ఉచిత ఎంబిబిఎస్ సీటు సాధించిన పేద విద్యార్థిని శిరీష



కల్హేర్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : కల్హేర్ మండలంలోని మహదేవ్ పల్లి గ్రామానికి చెందిన పేద రైతు చింతకాయల రాములు సునంద దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. అతను వ్యవసాయం చేస్తూ కూలినాలు చేస్తూ ముగ్గురు ఆడపిల్లల్ని ఉన్నత చదువులు చదివించగా చిన్న కూతురు శిరీష మొదటినుండే చదువులో చురుకుగా ఉంటూ మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట పట్టణంలోని మోడల్ స్కూల్ లో పదవ తరగతి చదివి 2019-2020 లో 10/10 జి పి సాధించింది. తర్వాత సోషల్ వెల్ఫేర్ గురుకులం చిట్కుల్ ఇస్నాపూర్ లో 2021-2022 లోఇంటర్మీడియట్ 955 మార్కులు సాధించింది. 2023-2024 నీట్ పరీక్ష రాసి జులై ఉత్తీర్ణత ఫలితం రాగా ఆల్ ఇండియా ర్యాంక్ 163429, స్టేట్ ర్యాంక్ 2781 , రాగా సోమవారం వెలువడిన కౌన్సిలింగ్ ఫలితాల్లో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ జగిత్యాలలో ఉచిత ఎంబిబిఎస్ ఉచిత సీటు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచింది.కృషి పట్టుదల తో చదివి తమ గ్రామానికి వన్నెతెచ్చిన శిరీష్ పేద రైతు వ్యవసాయ కూలీలైన చింతకాయల రాములు సునంద దంపతులు పట్టుదలతో ముగ్గురు పిల్లలను ఉన్నత చదువులు చదివించగా చిన్న చిన్న కూతురు సోమవారం వెలువడిన కౌన్సిలింగ్ లోసాధించిన ఉచిత ఎంబిబిఎస్ సీటు తో తమ కష్టాన్ని మరిచి ఆనందం వ్యక్తం చేయగా తమ గ్రామానికి చెందిన యువతి ఎంబీబీఎస్ సీటు సాధించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

---

## జ్వాలా ముఖి అమ్మవారిని దర్శించిన జి ఎం ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్



కంగ్టి,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : కంగ్టి మండలంలోని ఎడ్ల రేగడి తాండా లో నేడు నిర్వహించిన జ్వాలా ముఖి మరియు రాం సింగ్ మహారాజ్ జాతర కార్యక్రమానికి వారి ఆహ్వానాన్ని మన్నించి అక్కడికి విచ్చేసిన గుఱ్ఱపు మచ్చేందర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ గారిని సంప్రదాయ డోలు డప్పులతో ఘన స్వాగతం పలికిన తాండా వాసులు మరియు ఆలయ కమిటీ సభ్యులు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులైన జి ఎం ఆర్ మరియు వారి సంస్థ ప్రతినిధులు మరియు నాయకులు.తదుపరి వారిని సన్మానించిన ఆలయ పీఠాధిపతి మంగళ్ చంద్ మహారాజ్ అనంతరం తీర్థ ప్రసాదాలను తీసుకుని వారి సంప్రదాయ దుస్తులతో వారితో కలిసి వారి ఆచార నృత్యాలను చేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతీ,నారాయణఖేడ్ తాజా మాజీ జడ్పీటీసీ ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ సి , ఎస్ టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ లక్ష్మిబాయి రవీందర్ నాయక్, కృష్ణపూర్ తాజా మాజీ ఎంపీటీసీ సాగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి అంజయ్య, నాగల్గిద్ద తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,కంగ్టి మండల బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు ఎస్కే గంగారాం ముదిరాజ్,తడ్కల్ మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్,కృష్ణపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,దామర్గిద్ద పీఎం తాజామాజీ సర్పంచ్ శంకర్,స్థానిక గ్రామ సర్పంచ్ బల్ రాం,రాసోల్ గ్రామ తాజామాజీ సర్పంచ్ సాయిలు,గుఱ్ఱపు బాలరాజు,తాండా వాసులు,మహిళా మణులు, యువత తదితరులు పాల్గొన్నారు.

---

## ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : గ్రామపంచాయతీ ఎలుగోయ్ గ్రామం మొత్తం తిరిగి గ్రామ సమస్యలు తెలుసుకుని పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించనైనది ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు పలువురికి అవేర్నెస్ కల్పించనైనది గ్రామ సమస్యలపై అడిగి తెలుసుకోలేనిది తగు ఆదేశాలు పంచాయతీ కార్యదర్శి వాటిని తక్షణమే అమలు చేయుటకు సూచించనైనది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి




నర్సాపూర్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : కౌడిపల్లి మండలం రైలపూర్ గ్రామానికి చెందిన పోతారాజు చందర్ దుర్గమ్మకి 60. వేల రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణీ చేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ గ్రామ అధ్యక్షులు మన్నె రాజేశ్వర్ రావు పెంటరెడ్డి పోచగౌడ్ శంకర్ గౌడ్ నాగభూషణం సంతోష్ కుమార్ మహిపాల్ డీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ పాషా మండల టీపీపీసీ సోషల్ మీడియా కోర్డినేటర్ రామాంజనేయులు డి.రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మంగల్ పేటలో బతుకమ్మ ఉత్సవాల కోసం ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్



నారాయణఖేడ్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పేటలో 2వ, 3వ వార్డులో బతుకమ్మ ఉత్సవాల కోసం మంగల్ పేట్ శివార్లలోని డిఎస్పీ కార్యాలయం సమీపంలో పెద్ద పూలు వద్ద మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి సంవత్సరం డిఎస్పి కార్యాలయం సమీపంలోని పెద్దపూలు వద్ద ఉత్సవాలను నిర్వహించనున్నందున, ఉత్సవాల రోజున మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండడం కోసం ఆ ప్రాంతంలోని పరిసరాలను మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించి, మురాన్ని వేయించి, చదును చేయించారు. అనంతరం లైట్లను కూడా ఏర్పాటు చేయించారు.

# విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్య గోచరంగా మార్చింది



సిద్దిపేట జిల్లా ప్రతి నిది,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, సుమారు 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్య గోచరంగా మార్చిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీసీ, ఇతర సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వడం లేదు. దీని వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనివల్ల విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు, కాలేజి యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని మండిపడ్డారు.విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇంతకు మించిన ఉదాహరణ లేదన్నారు.తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 19 వేల కోట్లను ఫీజు రియంబర్స్మెంట్ కోసం విడుదల చేయడం జరిగిందన్నారు.ప్రతి ఏడాది సగటున క్రమం తప్పకుండా రెండు వేల కోట్లు విడుదల చేసిందని, కరోనా వంటి సంక్షోభ సమయంలోనూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికి కేవలం విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించామన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లో ఒక్క రూపాయి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్య పట్ల తమకున్న ప్రాధాన్యాన్ని చాటి చెపుతున్నదన్నారు.మంగళవారం నాడు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పిజి కాలేజేస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు మాజీ మంత్రి హరీష్ రావును కలిసి తమ కష్టాలు చెపుకొని ఆవేదన చెందారు.ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను వివరించారు.దసరా, దీపావళి వేళ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక పోతున్నామన్నారు. సిబ్బంది నుండి తమపై విపరీతమైన ఒత్తిడి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. భవనాల అద్దెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు వడ్డీలు కట్టలేక, కొత్త అప్పులు దొరకక కళాశాలల నిర్వహణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ఈ విషయంలో బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

# పలు గ్రామాల్లో దుర్గామాత విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమం







పుల్కల్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : మండలంలోని పలు గ్రామాల ప్రజలు మంగళవారం నాడు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అట్టి మండపాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమంలో కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు వచ్చి అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని కడుపునిండా భోజనం చేసి వెళ్లాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఇలాంటి ఉచిత భోజనాలు చేయడం ద్వారా పలు రకాల రోగాలు దూరం అవుతాయని గ్రామస్తుల నమ్మకం కాబట్టి ఎక్కడ ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు అక్కడికి ప్రజలు కులమతాలకు అతీతంగా పురుషులతో సమానంగా ఆడపడుచులు అంతా కలిసి కడుపునిండా భోజనం చేసి అమ్మవారిని మొక్కుకుంటారని గ్రామస్తుల నమ్మకం ఇకముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు ఇలాంటి ఉచిత అన్నదాన కార్యక్రమానికి తమ సొంత ఖర్చులతో ఇంత మందికి అన్నదానం చేయడం ద్వారా వారి కుటుంబ సభ్యులు బాగుండాలని గ్రామస్తులు కోరుతున్నారు ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు దాతలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు భేల్ భవన్స్ విద్యార్థి



రామచంద్రాపురం,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : రామచంద్రాపురంలోని భేల్ టౌన్షిప్ లో గల భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని హెూనీషా జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు అర్హత సాధించింది. సెప్టెంబర్ నెలలో తమిళనాడులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో 20-22 కిలోల విభాగంలో పాల్గొని హూనీషా బంగారు పతకం సాధించింది. ఉత్తరాఖండ్ లో అక్టోబర్ 9 నుండి 13వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి హానీషా అర్హత సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ శ్రీవాణి, హెడ్ మిస్సెస్ భాను నిర్మల మరియు పిఈటీ విభాగం విద్యార్థిని హెూనిషా ను అభినందించారు. చదువుతోపాటు క్రీడలలోనూ ప్రతిభ కనబరుస్తున్న హెూనీషా మునుముందు మరిన్ని పథకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.గ్రామస్తులు కోరుతున్నారు ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు దాతలు పాల్గొన్నారు.

# అమ్మవారి సమక్షంలో సామూహిక కుంకుమార్చన



రామచంద్రాపురం,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : రామచంద్రాపురం పట్టణంలోని మల్లికార్జున్ నగర్ దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అష్టాదశ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.మంగళవారం అమ్మవారు లక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి సమక్షంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు కార్తీక్, వంశీ, రాఘవేంద్ర, ఈశ్వర్, సాత్విక్, అజయ్, సంజయ్, రవి యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార సంస్థలతో యువతకు ఉపాధి... పట్టణాభివృద్ధి

- ఆర్వీ ఫెసిలిటీస్ మరియు ఎంటర్ ప్రైజెస్ ప్రారంభోత్సవంలో మాదిరి ప్రిథ్వీరాజ్



పటాన్‌చెరు,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఆర్ వీ ఫెసిలిటీస్ మరియు ఎంటర్ ప్రైజెస్ షాప్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం డి ఆర్ ఫౌండేషన్ కో - ఫౌండర్, బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ అతిథిగా హాజరయ్యారు. షాప్ వ్యవస్థాపకుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ ఇలాంటి వ్యాపారాలు పట్టణ అభివృద్ధికి తోడ్పడతాయని, స్థానికులకు ఉపాధి అవకాశాలు

# ఇటికేపల్లి గ్రామంలో 6వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు



రాయికోడ్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : రాయికోడ్ మండల కేంద్రంమైన ఇటికేపల్లి గ్రామంలో దేవి నవరాత్రుల మహెూత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ మహెూత్సవంలో భాగంగా 6వ రోజు అయినా మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ఉదయం నుండి పలు పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు అలాగే అమ్మవారి ఆలయంలో భజన భక్త బృందం కళాకారులచే రాత్రంతా భజన కీర్తనలు నిర్వహించారు. ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వివిధ గ్రామల భజన భక్త బృందం సభ్యులు కర్చల్ గ్రామం జై హనుమాన్ భజన భక్త బృందం సభ్యులచే, అలాగే నాగ్వార్,టేకుర్,రాఘవపూర్,ఖాన్జమాల్పూర్ భజన మండలి భక్తులు అలాగే ఇటికేపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ కార్యాలయములో బతుకమ్మ 7వ రోజు సంబరాలు



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లా కలెక్టరెట్ కార్యాలయములో వేపకాయల బతుకమ్మ 7వ రోజు సంబరాలు తెలంగాణ టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో సంఘం అధ్యక్షుడు జావేద్ అలీ, సంఘం సెక్రటరీ రవి, మరియు టీఎన్జీవో సభ్యులు మరియు కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు. బతుకమ్మ వేడుక ఘనంగా ప్రారంభమైనది, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ గారు డిఆర్ఓ పద్మజారాణి గారు హాజరై బతుకమ్మ ఉత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, “బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మను ప్రతిబింబించే ఒక ముఖ్యమైన ఉత్సవం. మహిళలు దీన్ని చాలా ప్రేమతో జరుపుకుంటారని ఈ పండుగ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని సూచిస్తుంది” అని అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలకు అధిక ప్రాధాన్యతనిచ్చే ఈ బతుకమ్మ వేడుకల్లో వేపకాయలతో ప్రత్యేక అలంకరణ చేయడం విశేషం. ప్రతి ఏడాది బతుకమ్మ పండుగను తెలంగాణలో మహిళలు అత్యంత ఆప్యాయంగా జరుపుకుంటారని అన్నారు వేపకాయలను ఉపయోగించి బతుకమ్మను నిర్మించడం, తద్వారా ప్రకృతిని, ఆరోగ్యాన్ని ప్రతిబింబించుకోవడం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచుతూ, తెలంగాణ ప్రజల సంస్కృతిని పురస్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅసో సియేట్ అధ్యక్షులు శ్రీకాంత్ వెంకట రెడ్డి కోశాధికారి శ్రీనివాస్ గౌస్ ఆస్మి సుధా మణి సుధారాణి శ్రీవాణి గారు పట్టణ శాఖ అధ్యక్షులు శివరాజ్ కార్యదర్శి యాదవ రెడ్డి వివిధ కార్యాలయ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేసినారు.

# నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఓటర్ జాబితా రూపకల్పన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

- నవంబర్ 6 లోపు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానాల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటర్ నమోదు గడువు.
- ఎమ్మెల్సీ ఓటర్ దరఖాస్తు గడువు పై విస్తృత ప్రచారం నిర్వహించాలి.
- అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడు, పట్టభద్రులు మరోసారి కొత్తగా తమ ఓటును నమోదు చేసుకోవాలి.
- డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై అభ్యంతరాల స్వీకరణ.
- గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లా కలెక్టర్ కు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించిన సీఈఓ.






సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలో ఖాళీ త్వరలో కానున్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం తేదీ :29.3.2025 న ఖాళీ కానున్నందున, వీటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్లకు సీఈఓ ఆదేశించారు.ఓటర్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలు, ఓటర్ నమోదు పై అక్టోబర్ 16, అక్టోబర్ 25న వార్త పత్రికలలో నోటీసు జారీ చేయాలని అన్నారు. ఈ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు లిఅర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు , పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారు చేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం, పట్టభద్రులు ఫారం 18 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్ 6 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. నవంబర్ 1,2024 ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యా బోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు, నవంబర్ 1,2024 కంటే 3 సంవత్సరాల క్రితం (1 నవంబర్ 2021) నాటికి డిగ్రీ లేదా సమాన స్థాయి విద్య పూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు, పట్ట బద్రులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా ceotelangana.nic.in అనే వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువు పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, జిల్లాలోని డిగ్రీ ప్రొఫెషనల్ కాలేజీల , ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు , అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటర్ గా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు జాబితా రూపొందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల పై కలెక్టర్లకు శిక్షణ అందించారు. ఈ వీడియో సమావేశం లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , రెవిన్యూ అదనపుకలెక్టర్ మాధురి , ట్రై నీ కలెక్టర్ మనోజ్ , ఆర్ డి ఓ రాజు ,ఎన్నికలవిభాగం సూపరెంటెండెంట్ ఆంథోనీ , తహసీల్దార్ దేవదాస్ పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్పాండే



సదాశివపేట,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణంలోని శ్రీ మాత్రే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్పాండే అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ పాండే మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాత్రే అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గడీల రామ్ రెడ్డికి శుభాకాంక్షలు



సదాశివపేట,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : సీడీసీ చైర్మన్ గా ప్రమాణం చేసిన గడీల రామ్ రెడ్డి ని నిన్న సిపిఎం పార్టీ సదాశివపేట మండల కమిటీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి పి ప్రవీణ్ కుమార్ నాయకులు అనిల్ రమేష్ గౌడ్ భూషణం ఏసోబు మల్లేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గామాత నవరాత్రులు, మంజీరా నగర్ లో మహా అన్నదాన కార్యక్రమం



పఠాన్ చెరువు,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడ మంజీరా నగర్ కాలనీ 21 వ వార్డు పరిధిలో గల శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున విజయవంతం చేసిన కాలనీవాసులకు మాత మాల ధరించిన స్వాములకు చుట్టుపక్కల కాలనీవాసులకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన మన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు అమీన్పూర్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎడ్ల రమేష్ ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున విజయవంతం చేసిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపినారు.

# దుర్గామాత అమ్మవారి వద్ద యాదగిరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



జోగిపేట,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో పబ్బతి హనుమాన్ జోగిపేట్ ఆలయం వద్ద దేవీ నవరాత్రి ఉత్సవ భాగంగా విశ్రాంతి ఉద్దే ఆకుల యాదగిరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆకుల యాదగిరి మాట్లాడుతూ అన్నదానం అన్న కన్న గొప్ప ది ఏది లేదు కాబట్టి నిర్వహిస్తున్నట్లు విశ్రాంతి ఉద్యోగి ఆకుల యాదగిరి అన్నారు ఈ కార్యక్రమంలో శరన్నవ రాతి ఉత్తోత్సవ కమిటీ సభ్యులు పులగం గోపాల్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డి బీ నాగభూషణం చాపల వెంకటేశం సారా శ్రీధర్ ఆకుల సంతోష్ కుమార్ దుర్గామాత భక్తులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ ఫల పరిశోధన కేంద్రంలో డ్రాగన్ ఫ్రూట్ మేళా





సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్ ఫల పరిశోధన స్థానం లో డ్రాగన్ ఫ్రూట్ మేళా నిర్వహించారు.. ఈ మేళాలో డ్రాగన్ ఫ్రూట్ కు చెందిన పలు రకాలను ప్రదర్శించారు. ఈ పంట సాగుపై ఆసక్తి ఉన్న రైతులను ఈ మేళాకు ఆహ్వానించి వారి అనుభవాలను వివరించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండా లక్ష్మణ్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ నీరజ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ డ్రాగన్ ఫ్రూట్ పై ఇక్కడ పరిశోధనలు కొనసాగుతున్నాయని డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ఇక్కడ నేలలు అనుకూలమని శాస్త్రజ్ఞులు గుర్తించారన్నారు. మార్కెటింగ్ సదుపాయం కూడా మెరుగ్గా ఉన్న నేపథ్యంలో దీని సాగుకు ప్రోత్సహించేలా చర్యలు కూడా తీసుకుంటామన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పండిస్తున్న రైతులు వారి అనుభవాలను వెల్లడించారు..ఈ కార్యక్రమంలో రైతులు శాస్త్రవేత్తలు అధికారులు పాల్గొన్నారు.

# మూడు నల్లా ముచ్చటగా ట్రాఫిక్ సింగ్నల్ పట్టించుకోని అధికారులు

**- సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు ఆరోపణ**




జహీరాబాద్,అక్టోబర్ 09 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ పట్టణములో ని ట్రాఫిక్ సింగ్నల్ మూడు నల్లా ముచ్చటగా మారిందని సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రోజు రోజు కు జహీరాబాద్ పట్టణం విస్తరించడంతో ప్రజానీకం పెరిగిపోతోందని జహీరాబాద్ పట్టణం పెద్ద పారిశ్రామిక ప్రాంతంగా ఎదుగుతుందని అందులో జహీరాబాద్ నియోజక వర్గ ప్రజలు రోజు వారీ పనుల మీద కూలి పనుల వారు వ్యాపారస్తులు ఉద్యోగులు బీస్నెస్ వారు వారిపనుల మీద జహీరాబాద్ పట్టణానికి రోజు వస్తుంటారు పోతుంటారు కానీ సమస్య పరిష్కరించడంలో అధికారులు విఫలం అయ్యారని ఆయన అన్నారు. పట్టణంలో హైవే రోడ్డు మరియూ భవాని మందిర్ రోడ్డు బిలోక్ రోడ్డు హన్మహన్ మందిర్ రోడ్డు ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు వివిధ కూడలిలో జనం విపరీతంగా ఉంటున్నారని ఆయన అన్నారు. అదే విదంగా నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు డివేడర్ పై మరయూ విద్యుత్ స్తంభాలకు ఫ్లెక్సి కట్టడం వట్టిని నెలల తరబడి తొలగించక పోవడం వలన ప్రజలు రోడ్డు దాటడానికి ఇబ్బందులు పడుతూన్నారని ఒక్కో సమయంలో రోడ్డు దాటుతున్నపుడు ఫ్లెక్సిలు ఆడంగా ఉండటంతో అక్కడ నుండి వచ్చి వాహనాలు కనిపించక జనాలు రోడ్డు దాటుచున్నపుడు ఆక్సిడెంట్ లు జరిగి ప్రమాదాలకు దారి తిస్తున్నాయని ఆయన అన్నారు లక్షలు వెచ్చించి ట్రాఫిక్ సింగ్నల్ ను ఎరుపాటు చేసిన ఉపయోగము లేదని చెడిపోయి సంవత్సరం కావస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరైన ది కాదని సింగ్నల్స్ లేకపోవడంతో ప్రజలు రోడ్డు దటలంటే ప్రణాలు అరిచితిలో పెట్టుకుని రోడ్డు మీదకు రవాలిసి వస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం గొప్పలు చెపుకోవడం కాదు ముందు ప్రజల కు కావల్సిన సదుపాయాలు ఏమికవలో చూడాలని ముందుగా ట్రాఫిక్ సింగ్నల్స్ ను ప్రారంభించి ట్రాఫిక్ ను నియంత్రించండి అప్పుడు గొప్పలు చెప్పుకోండి అని ఆయన అన్నారు.జహీరాబాద్ పట్టణంలో ప్రభుత్వ నిధులు ఏమవుతున్నాయో అధికారులకే తెలుసు కానీ ఎక్కడ పట్టణం అభివృది చేయడంలేదు జహీరాబాద్ పెద్ద పారిశ్రామిక వాడ జహీరాబాద్ పట్టణానికి ఎన్ని అయిన నిధులు తెస్తామని చెపుతున్న నాయకులు మరి రోడ్డు పై ట్రాఫిక్ సింగ్నల్స్ కనబడడం లేదా మునిసిపల్ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లెక్సీ పెట్టు కోవడానికి మునిసిపల్ పర్మిషన్ తీసుకోవాలి వాటికి స్క్వయర్ ప్రకారం అమౌంట్ ను నిర్ణయించాలి దానివలన మునిసిపల్ ఆదాయానికి గండి పడుతుందని ఆయన అన్నారు వెంటనే ట్రాఫిక్ సింగ్నల్స్ ను ప్రారంభించాలని లేకుంటే సీపీఐ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని ఆయన అన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com